నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
13 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా







## వైసీపీ, టీడీపీలలో
# ఉండేదెవరు.. ఊడేదెవరు..?!

- గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల కసరత్తు
- ఒక్కొక్కరి పనితీరు,సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్న జగన్
- అన్ని టిక్కెట్లు ఎన్నికల సమయంలోనే అంటోన్న చంద్రబాబు
- వైసీపీ ఎమ్మెల్యేలు.. టీడీపీ ఇన్‌ఛార్జిలలో మొదలైన టెన్షన్
- జిల్లాలో జనసేన ఏ సీటు కోరనుందోనన్న టెన్షన్
- ఇప్పటికే వైసిపిలో టిక్కెట్లు కేటాయింపులో అసంతృప్తి రాగాలు
- ఎంపీ 'లావు'కు మృగ్యమైన నర్సరావుపేట సీటు
- కృష్ణదేవరాయలుకు టీడీపీ గాలం..?!
- పల్నాడు రాజకీయ యువనికపై మారుతోన్న సమీకరణం

**నేటి దినపత్రి సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

టెన్షన్ మొదలైంది. గెలుపే లక్ష్యంగా ఎన్నికల యుద్ధం సాగించాలని భావిస్తున్న ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. గెలిచే అభ్యర్థులనే రంగంలోకి దించాలన్న నిర్ణయానికి వచ్చిన వైసిపి,టిడిపి లు వచ్చినల్లు తెలుస్తోంది. ఇందులో అధికార వైసిపి ముందుగా అభ్యర్థులపై కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే సుమారు 60 సీట్లపై కసరత్తు పూర్తి చేసిన వైసిపి వాటిని ప్రకటించింది. గతంలోనే వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి గడపగడప సమీక్షలో ప్రజాబీష్టం మేరకే అభ్యర్థులను ఎంపిక ఉంటుందని కుండ బద్దలు కొట్టారు.అనుకున్న విధంగానే అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తున్నారు. కొందరు సానుకూలంగా స్పందిస్తే ..ఇంకొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొందరు పార్టీ మారటానికి సిద్ధమవుతున్నారు.ఇదిలావుండగా, టిడిపి కూడా అభ్యర్థులు ఎంపికలో వడపోత పడుతున్నట్లుగా సమాచారం అందులోంది. రాష్ట్రంలోని అనేక నియోజకవర్గఆలలో విస్తృతంగా సర్వేలు

మిగతా 3వ పేజీలో



## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్
# ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జంగా

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి శుక్రవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. వినూత్న వార్త కథనాలు అందించడంలో నేటి దినపత్రిక సూర్యకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. బడుగు, బలహీనవర్గాల ఉన్నతికి పాటుపడుతున్న ఇలాంటి పత్రికను ప్రతి ఒక్కరు ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తున్న నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం వినూత్నంగా క్యాలెండర్ ను రూపొందిస్తున్నారని పత్రిక యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా పేరుపొందిన నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నూకారపు సూర్య ప్రకాష్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ధైనందిన జీవితంలో పత్రిక పాత్ర

మిగతా 3వ పేజీలో

## నమ్ముకున్న వారికి...
# న్యాయం ఎక్కడ ?



- పార్టీని నమ్ముకున్న వారికి మొండి చెయ్యి
- కొత్తగా పార్టీలో వచ్చిన వారికి సీట్లు... బీసీ సంఘాల ఆగ్రహం
- లావుకు సీటును ఇవ్వకపోవడంతో పార్టీ నాయకుల అసంతృప్తి
- కష్టపడ్డందుకు ఫలితం ఇదేనా అంటున్న 'జంగా' అభిమానులు.

వివరాలు 3వ పేజీలో



## ఇంటి నుంచే ఓటు వేయండి

- 3లో



## కొండవీడు నగర వనంలో జిల్లా కలెక్టర్ శివశంకర్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కొండవీడు నగరవనంలో నడికట్టు రామిరెడ్డి సేవ సమితి, చిరుమామిళ్ల వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన బోటును పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కొండవీడు లోని వెదుళ్ల చెరువు నందు బోటింగ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వారు నడికట్టు వెంకటరామిరెడ్డి తో కలసి బోటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ శివశంకర్ లోతేటి, ట్రైని కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా అటవీ అధికారి ఎం రామచంద్రరావు, నడికట్టు వెంకటరామిరెడ్డి, శివారెడ్డి, మండల తహసీల్దార్ వైవీబీ కుటుంబరావు, ఎంపీడీఓ హనుమారెడ్డి, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**పిడుగురాళ్ల-కొండమోడులో ....**

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల-కొండమోడులో కెయన్‌ఆర్ విద్యా సంస్థలు,పిఎస్‌ఆర్ డిగ్రీ కాలేజీలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు మాట్లాడుతూ భారతదేశం ఔన్నత్యాన్ని చికాగో లో జరిగిన ప్రపంచ స్థాయి సర్వమత సమ్మేళనంలో తన అద్భుతమైన ప్రసంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందన్నారు.ఆయన జీవిత చరిత్రను చదివితే యువతకు స్ఫూర్తి ప్రదాత,మార్గదర్శకుడు స్వామి వివేకానంద చెప్పే ప్రతి మాట చైతన్యపరిచే ఒక మార్గం లాంటిదన్నారు.డైరెక్టర్ బాడిశ మస్తాన్ రావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా యువతరానిదే,యువత తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని వారిలో అనంతమైన శక్తి దాగి ఉందని,యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ నరసింహారావు,ఎం సోమేశఖర్,డి నాగమల్లీశ్వరి,బి ఇందు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

నవ చైతన్య వివేక సమితి సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తాలూకా సెంటర్లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పలువురు పెద్దలు, పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ కార్యకర్తలు, సేవా సమితి సభ్యులు వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి రాంబాబు మాట్లాడుతూ... యువతకు స్ఫూర్తినిచ్చిన స్వామి వివేకానంద జీవిత చరిత్ర ఎంతో ఆదర్శమని కొనియాడారు. నవ చైతన్య వివేక సమితి అధ్యక్షులు నోముల వెంకట చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం అనంతరం... పేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, అచ్యుత శివప్రసాద్, కొత్త లక్ష్మయ్య, విప్పర్ల పాండురం గారావు, సూరం నారాయణరెడ్డి, సాంబశివరాజు పాల్గొన్నారు.



**దేశ ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు**

భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటటంతో పాటు "యువత" కు స్ఫూర్తి దాయకంగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా శు జీవితం సరైన దారిలో నడుస్తుందని చెప్పారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావ్, నందిగం గురవయ్య, బొక్క భాస్కర్ రావు, గోరంట్ల కొండలు, జడ కమల్ కుమార్, కొరబండి రాబర్ట్, మాలపాటి దేవరాజ్, వర్ల వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.



**శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో....**

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్

స్వామి వివేకానంద 161 వ జయంతి కార్యక్రమం శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని ఆర్అండ్ బి బంగ్లా ఎదురు గల స్వామి వివేకానంద విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహిఌచినట్లు శ్రీ రామకృష్ణ సేవ సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాచర్ల పట్టణ సిఐ పి.శరత్ బాబు హాజరై ముందుగా గోవిందరెడ్డి తో కలసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమం లో సెక్రటరీ పోలిశెట్టి పుల్లారావు, వైస్ ప్రెసిడెంట్లు గంధ్రకోట శివసుందర ప్రసాద్, దగ్గుల కోటిరెడ్డి, గాజుల నరసింహారావు, రుద్రాల రామాంజి, పోలకం వీరయ్య, పమ్మి ప్రభాకర్ రెడ్డి, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోలిశెట్టి లక్ష్మీనారాయణ, ముత్తాల పాపిరెడ్డి, సూర్య చంద్ర, మల్లయ్య, మద్దికర చంద్రశేఖరరెడ్డి, మన్నెం పాండు రంగారావు, గురజాల అప్పారావు, కే. అన్నారావు, కాశీ, చిల్లంచర్ల ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో చీరల పంపిణీ



మాచర్ల ,మేజర్ న్యూస్

నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డప్పు,జానపద కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పలువురు యాచక మహిళలకు చీరలు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆదాం మాట్లాడుతూ తమ సంఘం తరఫున డప్పు జానపద కళాకారుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్లు మంజూరు డప్పు వాయిద్యాల పంపిణీ,అలాగే పేద మహిళలకు, యాచకులకు చీరలు పంపిణీ వస్త్ర దానం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అల్లివెంకట్రావు, బీర్నీడి కుమార్, మాచర్ల కాశయ్య, గోలి కృష్ణ,పేరువాల ఆదాం,మాచర్ల రామారావు,పొన్నల ప్రవీణ్ కుమార్, కందుల వెంకయ్య, తీగల మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా గుడివాడ



వినుకొండ, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా వినుకొండ కు చెందిన గుడివాడ చిన గుర్నాధం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని కాకుమాను బజారులోని దేవి ప్రసాద్ ఏసి కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన సమావేశంలో...జిల్లా మాజీ అధ్యక్షులు మేళ్ళచెర్వు ఆంజనేయులు, చందోలు శివ కృష్ణారావు, పెరుమాళ్ల శివన్నారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి కోటేశ్వరరావు, బత్తుల మురళి, అడ్డగిరి ద్వారక వాసు లు పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు గా గుడివాడ చిన గుర్నాధం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతా పుల్లారావు, గుండా రామారావు, చందోలు ప్రకాశరావు, కొత్తా సాంబశివరావు, మోటమర్రి నరసింహారావు, ఖజ్జాయం లక్ష్మీ నారాయణ, కే. కోటేశ్వరరావు తదితరులు పొల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు గుర్నాధం ను దుశ్శాలవాలతో సత్కరించి అభినందించారు.

## కార్మికులకు దుస్తుల పంపిణీ

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్





నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ (సీ టిజన్ కన్స్యూమర్ ఇంప్లిమెంట్ సొసైటీ) అధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డు కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు . పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న అభయాంజనేయ ఆటో కన్సల్టెన్సీ వద్ద శుక్రవారం ఉదయం ముతా కార్మికులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా శ్రీ లక్ష్మీ విలాస్ బ్యాంక్ మేనేజర్ లీల వెంకటేశ్వరరావు,నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ (సిటిజన్ కన్స్యూమర్ ఇంప్లిమెంట్ సొసైటీ వైస్ చైర్మన్ ఆలపాటి రాంబాబు, ట్రెజరర్ దేవరశెట్టి శ్రీనివాసరావు ,ఏ పి టి ఎస్ స్టేట్స్ ఎడ్యుకేట్ నెంబర్ వేల్పుల మహేష్, దేవరశెట్టి సుబ్బారావు, వాసవి విలాస్ రామకృష్ణలు పాల్గొని కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, నూతన సంవత్సరంలో కార్మికులు నూతన దుస్తులు ధరించాలనే తలంపుతో కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు. 50 మంది కార్మికులకు దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శ

నరసరావుపేట, మేజర్‌న్యూస్



నియోజకవర్గంలోని పాలపాడు మరియు పరగటిచర్ల గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. పాలపాడు గ్రామంలో యక్కంటి వీరమ్మ మరియు పరగటిచర్ల గ్రామంలో యాలమాబ్రమ్మయ్య పార్థవదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, మాజీ మండల కన్వీనర్ ఎంపీటీసీలు, సర్పంచులు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి హక్కు చట్టం 27/2023 ను వెంటనే రద్దు చేయాలన్న పీడీఎం

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పట్టణంలోని జానపాడు రోడ్డులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023 తీసుకొచ్చి రైతుల మేలు కోసం తెచ్చామని,కోర్టులకు వెళ్లాల్సిన అవసరం లేదని అంతా రెవిన్యూ అధికారులే పరిష్కారం చేస్తారని ఆర్భాటంగా ప్రకటించారు.దీనికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా వంతపాడుతుంది.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెవెన్యూ వ్యవస్థ ఎన్నో అక్రమాలు చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుంది.ఈ అక్రమాలపై రైతులు న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నారు.ఇప్పుడు తెచ్చిన భూమి హక్కు చట్టం ద్వారా రైతులకు ఉన్న ఆ హక్కును రాష్ట్ర ప్రభుత్వం లే కుండా చేస్తుంది.క్రింద స్థాయి నుండి కలెక్టర్ సాయి వరకు రైతులకు ఏమన్నా సమస్యలు వస్తే పరిష్కరిస్తారని అప్పటికి పరిష్కారం కాకపోతే హైకోర్టుని ఆశ్రయించ వచ్చని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది.రెవిన్యూ అధికారులు ఒకరు భూములు మరొకరికి అక్రమ పద్ధతుల్లో రికార్డుల కెక్కిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు పెంచుతున్నారు.పీకల లోతు అవినీతిలో కూరుకుపోయింది.ఈ చట్టం ద్వారా వైశ్యామ్యాలు



మరింత పెరగనున్నాయి.అవినీతి కూడా ఎన్నడు లేని విధంగా పెరుగనున్నది.న్యాయవాద వృత్తి సైతం దెబ్బతిన నున్నది,న్యాయవాద వృత్తిలో ఆధారపడి న్యాయవాదులు గుమస్తాలు వేలమంది జీవిస్తున్నారు.ఆ కుటుంబాలు రోడ్డున పడనున్నాయి.పేరుకి రైతు మేలు కోసం భూమి పరిరక్షణ చట్టమంటూ అంతిమంగా రైతులను భూముల నుండి దూరం చేసి కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానిలకు భూములు కట్టబెట్టనున్నారు.పేద రైతు పోటీ పడలేక, స్థానిక న్యాయస్థానాల ఆశ్రయించలేక,హైకోర్టుకెళ్లే అవకాశం ఉన్న శక్తి లేక భూమిని కోల్పోయే పరిస్థితి పేద రైతులకు ఏర్పడుతున్నది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పగడ్బందీగా రైతులను దెబ్బతీయడానికి తెస్తున్న చట్టమే భూ పరిరక్షణ చట్టం, అంతేకాదు ఇటీవల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూ సర్వే కూడా అతుకుల బొంత,ఒకరి భూములుమరో ఒకరికి రికార్డులకెక్కిస్తూ రెవెన్యూ అధికారులు చేస్తున్న మోసం అంతా ఇంత కాదు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లో పొందుపరిచిన అంశాలు అంతర్జాతీయ ఫైనాన్స్ క్యాపిటల్ అనుకూలంగా ఉన్నాయి,ఇప్పటికే రాష్ట్రంలో భూమి వివాదాలకు కేంద్రం 90% రెవెన్యూ వ్యవస్థ, పలు సందర్భాల్లో న్యాయస్థానాలు కూడా ఈ విషయాలను స్పష్టం చేశాయి.నేడు రెవిన్యూ అధికారుల చేతుల్లో ప్రజల ఆస్తుల్ని పెట్టడం అంటే దొంగ చేతికి తాళం ఇవ్వటం, అంతకుమించి మరేమీకాదు.బాధితులు డివిజనల్,జిల్లా స్థాయి సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం లేదు. భారత రాజ్యాంగం కల్పించిన న్యాయం పొందే హక్కుని కాలరాయటమే, రాష్ట్ర స్థాయి అథారిటీ తీర్పులపై మాత్రమే హైకోర్టుని ఆశ్రయించాలి. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ,పేద రైతులు హైకోర్టును ఆశ్రయించే శక్తి లేక, కార్పొరేట్ శక్తుల పోటీకి తట్టుకోలేక భూములను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివా సరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరావు,సిపిఐ పట్టణ కార్యదర్శి జె కృష్ణా నాయక్,ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు కే కుమార్ పాల్గొన్నారు.

# ఇంటి నుంచే ఓటు వేయండి

## అమల్లోకి కొత్త పద్ధతి - ఎలా వేయాలంటే ..?

**త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం కొత్త పద్ధతిని అమల్లోకి తెచ్చింది. వయోవృద్ధుల్ని, వికలాంగులను గౌరవిస్తూ ఇంటినుంచే ఓటు వేసే సౌకర్యాన్ని కల్పించింది. ఇంటి వద్ద నుంచే ఓటు వేసే పద్ధతిని ఎలా అమలు చేయాలి, సాంకేతిక సమస్యల గురించి తెలుసుకుందాం..**

**నరసరావుపేట మేజర్ న్యూస్**

కేంద్ర ఎన్నికల సంఘం ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశాన్ని దివ్యాంగులకు, వయోవృద్ధులకు కల్పించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ తెలిపారు. పల్నాడు జిల్లాలో 26,083 మంది దివ్యాంగులు, 25, 590మంది 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉన్నారు. 58 మంది 100 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే దివ్యాంగులు, వయోవృద్ధులు, కొవిడ్ రోగులు, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన ఐదు రోజుల్లోగా ఫారం-12డి ద్వారా తమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. ఉంటుంది. దివ్యాంగ, వయోవృద్ధ ఓటర్లు ఉండే బీఎల్‌వోల వద్ద ఫారం-12 డి అందుబాటులో ఉంచనున్నారు. తమ పోలింగ్ కేంద్రం బీఎల్‌వోల వద్ద ఫారం-12డి తీసుకుని పూర్తి చేసి బీఎల్‌వోలకు లేదా ఆర్‌వోలకు అందజేయాలి. దరఖాస్తుల ఆధారంగా రిటర్నింగ్ అధికారులు వయోవృద్ధులు, దివ్యాంగ ఓటర్ల ఇళ్ల వద్దకే పోస్టల్ బ్యాలెట్‌ను పంపిస్తారు. కాగా దివ్యాంగుల్లో 40శాతానికిపైగా వైకల్యత్వం ఉన్న ఓటర్లకే ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. అలాంటి వారు తమ వైకల్యత్వాన్ని ధ్రువీకరించు కునేందుకు సదరం సర్టిఫికెట్‌ను జత చేయాలి.

**రహస్య ఓటింగ్**

ఇంటి వద్దనే ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తుంది. ఫారం-12డి ద్వారా దరఖాస్తు చేసుకున్న ఓటరు ఇంటికి ఎన్నికల సిబ్బంది మొబైల్ వాహనంలో చేరుకుని ఓటరుకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తారు. అధికారులు నిర్దేశించిన చోట ఓటరు రహస్యంగా తన ఓటు వేసి బ్యాలెట్ బాక్సులో వేయాల్సి ఉంటుంది. ఇద్దరు పోలింగ్ అధికారులు, పోలీసు అధికారితో పాటు ఓ వీడియో గ్రాఫర్ సమక్షంలో ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఓటరు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే ప్రక్రియనంతా వీడియోగ్రఫీ చేయనున్నారు. ఈ ప్రక్రియను ఎన్నికలకు ఒకరోజు ముందుగానే పూర్తి చేస్తారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జంగా

(మొదటి పేజీ తరువాయి)

ఎనలేదిదన్నారు. వినూత్న వార్త కథనాలను, సామాజిక కోణంలో చూపిస్తున్న నేటి దినపత్రిక సూర్య చేస్తున్న పాత్ర అనిర్వచనీయమైనదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ గా పనిచేసిన కాకుమాను పెద్దపేరిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బెహరా వెంకట శ్రీనివాసరావు, వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు గద్దల వేదమని, శ్రీనగర్ మాజీ సర్ మాజీ సర్పంచ్ మాశెట్టి పుల్లారావు, నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఇంచార్జ్ బలుగూరి నరసింహారావు, జిల్లా మేనేజర్ పువ్వాడ అమర శివప్రసాదు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : ఎస్ఐ రాజశేఖర్



**మాచర్ల, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాచర్ల రూరల్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కోడిపందెలు, పేకాట, గుండాట, జూదం లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మాచర్ల రూరల్ ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, రూరల్ సీఐ షమీముల్లా ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఎవరైనా కోడిపందెలు, జూదలను ప్రోత్సాహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రతిఒక్కరు ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని గ్రామాలలో కొత్త వ్యక్తుల సంచారం పట్ల ఏమైనా అనుమానాలు ఉంటే అలాగే ఎక్కడైనా కోడిపందెలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ లకు తెలియజేయాలనీ, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయాని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# నమ్ముకున్న వారికి.. న్యాయం ఎక్కడ ?



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** నమ్మినవారికి న్యాయం ఎక్కడా అంటూ నిజంగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు కురిపిస్తున్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం చోటు చేసుకున్న పరిణామాలు అప్పటి కాంగ్రెస్లో జగన్ ముఖ్యమంత్రి కావాలని ఒక వర్గం వద్దంటూ ఒక వర్గం రాజకీయాలు చేశారు. చివరకు ముఖ్యమంత్రిగా కొణిజేటి రోశయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఆ టైంలో జగన్మోహన్ రెడ్డి పార్టీ పెడతారు ముఖ్యమంత్రి అవుతారు అని ఎవరో అనుకోలేదు కానీ అప్పుడు ఆయనకి అండగా నిలిచిన వారిలో గురజాల నియోజకవర్గం చెందిన బీసీ నాయకుడు జంగా కృష్ణమూర్తి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని ఉద్దేశంతో పిడుగురాళ్ల నుండి హైదరాబాద్ వరకు దాదాపు 20 రోజులపాటు పాదయాత్ర చేసి అప్పట్లో చరిత్ర సృష్టించారు అనంతరం కాంగ్రెస్ పార్టీని వీడి వైయస్సార్సీపీలో జగన్ వెంట నడిచారు పార్టీ స్థాపనలో కీలక సభ్యులుగా ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లిన సమయంలో ఆయనపై అక్రమ కేసులు బనాయించారంటూ నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు అనంతరం షర్మిల పాదయాత్రలో కీలక పాత్ర పోషించి పాదయాత్ర విజయవంతం అయ్యేలా కృషి చేశారు 2014లో గురజాల నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో పరాజయం పాలైన నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా గాని నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ అక్రమ కేసులు బనాయించిన తెలుగుదేశం పార్టీపై దాచేపల్లి నుండి గురజాల వరకు పాదయాత్రగా ప్రజలతో కలిసి వెళ్లి అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ పోరాటం చేసి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. 2017 నుండి రాష్ట్ర మొత్తం పర్యటించి బీసీ కులాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి వైఎస్ఆర్సిపి విజయానికి గురజాల టిక్కెట్టు కూడా త్యాగం చేసి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుపడుతుందని అభివృద్ధి చెందుతుందని తీవ్రంగా శ్రమించారు. పార్టీ అధికారంలో రావటానికి తన వంతు కృషి చేశారు కానీ వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారు అంటూ జంగా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ కృష్ణదేవరాయలు ఇంకా ఐదు సంవత్సరాలలో పార్లమెంటులో తన గళం విప్పి పలనాడుకు నిధులు రావడంలో వరికపుడిసెల ప్రాజెక్టుకు అనుమతులు తీసుకురావడంలోనూ ఎంతో కృషి చేశారు మిస్టర్ క్లీన్ గా మంచి పేరున్న లావుకు టికెట్ నిరాకరించడంపై వైసీపీ శ్రేణులు అసంతృప్తి కి లోనవుతున్నారు. ఇకనైనా పార్టీ పెద్దలు చిన్న చిన్న తప్పిదాలను గమనించి సరి చేసుకుంటే మళ్లీ అధికారంలోకి వస్తుందని లేకపోతే ఇక అంతే సంగతులు అని విశ్లేషకుల అభిప్రాయం.

# ఉండేదెవరు.. ఊడేదెవరు..?!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన టిడిపి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులు ఎంపికలో కొద్దిగా అసంతృప్తి ఉన్నా అక్కడ మరోకరిని నియమించాలని భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది.ఇక్కడ, సీనియర్లు, జూనియర్లు అన్న తేడా లేకుండా కొత్త వారికి అవకాశం కల్పిస్తే బాగుంటుందన్న చర్చ పార్టీలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. కాగా, గెలిచే అవకాశం ఉన్న సీనియర్లకు టిక్కెట్లు ఇచ్చినా..అసంతృప్తి ఎక్కువగా ఉన్న వారికి నచ్చజెప్పాలని పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చెపుతున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు టిడిపి,జనసేన కలిసి పోటీ చేయనున్న తరుణంలో జిల్లాలో ఏ సీటుకు జనసేన ఎసరు పెడుతుందోన్న ఆందోళన తెలుగు తమ్ముల్లలో మొదలైంది. దీంతో నియోజకవర్గాలలో ఎవరు ఉంటారో.. ఎవరు ఊడతారో భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

**ఎన్నికలకు సైన్యాన్ని సిద్ధం చేసిన వైసిపి అధినేత:**

ఎన్నికల యుద్ధంకు సన్నాహాలు మొదలయ్యాయి. వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన సైన్యంకు సంసిద్ధం చేశారు. నాలు గున్నర ఏళ్ల ఒక ఎత్తు.. వచ్చే 90 రోజులు ఒక ఎత్తు అంటూనే వారు ఏం చేయాలో హితబోదచేశారు. ఇప్పటికే ఎమ్మెల్యేలకు అస్త్రశస్త్రాలను అందించిన ముఖ్యమంత్రి రానున్న 90 రోజుల్లో ఆ అస్త్రాలను ఏ విధంగా ఉపయోగించాలో ఉద్బోదించారు. వైనాట్ 175 అంటూనే ఎమ్మెల్యేలు,పార్టీ కేడర్లో కాన్ఫిడెన్స్ పెంచారు. ఒక వైపు హిట్పోర్ట చేస్తూనే మరో వైపు ప్రజా భీష్టం ఉన్న నేతలకే టిక్కెట్లు ఇస్తామని బాంబు పేల్చి..టిక్కెట్లు రాని వారికి వేరే అవకాశం కల్పిస్తానని ఆయింట్ మెంట్ పూసారు. అయితే , జగన్ ఏదైతే అంటారో అది చేస్తారన్న భావనతో ఎమ్మెల్యే ఎన్నికల రణ క్షేత్రంలోకి దూకేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా యుద్ధంలో ముందుకు కదలాలంటే **అస్త్రాలతో పాటుగా సైనికులను కూడా సిద్ధం చేయాలి.**

ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలలో ద్వితీయశ్రేణి నేతలు, కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్న తరుణంలో వారికి ఏ తాయిలాలు ఇచ్చి యుద్ద క్షేత్రంలోకి దించాలో మీరే ఆలోచించాలని కూడా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు సూచించినట్లు సమాచారం అందు తోంది. ప్రత్యర్థులను ఎదుర్కోవాలంటే నియోజక వర్గాలలో అసమ్మతి ఉండకూడదని భావించిన జగన్ అలాంటి నియోజకవర్గాల సమస్యలను స్టీరింగ్ కమిటీకీ అప్పజెప్పాలని నిర్ణయించినట్లు సమాచారం అందుతోంది. ఇదిలా వుండగా, ఇప్పటి వరకు అనేక సర్వేలు నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇంటిలిజన్స్ ఇచ్చిన సమాచారం, ఐ ప్యాక్ ఇచ్చిన సర్వే రిపోర్టును కూడా పరిగణలోకి తీసుకుని టిక్కెట్ల కేటాయింపు జరపాలని నిర్ణయించినట్లు సమాచారం అందుతోంది. ఈప్రకారంగా చూస్తే ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 17 నియోజకవర్గాలు ఉంటే వాటిలో పల్నాడు జిల్లాలో 7 నియోజకవర్గాలు ఉన్నాయి.గత నెల రోజులుగా అభ్యర్ధుల ఎంపిక విషయంలో కసరత్తు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనేక నిర్ణయాలు తీసుకున్నారు.జిల్లాలో చిలకలూరిపేట అసెంబ్లీ సీటును మార్చగా, ఎంపి కృష్ణదేవరాయలు సీటుపై ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోంది. అయితే గురువారం ముఖ్యమంత్రితో బేటీ అయిన పల్నాడు ఎమ్మెల్యేలు కృష్ణదేవరాయలునే ఉంచాలని ముఖ్యమంత్రిని అడిగినట్లు తెలుస్తోంది.అయితే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించనట్లు సమాచారం. దీంతో నర్సరావుపేట ఎంపి సీటు కృష్ణదేవరాయలుకు మృగ్యమైనట్లు తెలుస్తోంది. ఈవిషయంపై మొదటినుంచి కన్నేసిన టిడిపి కృష్ణదేవరాయలుకు గాలం వేస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఒక వేళ కృష్ణదేవరాయలు టిడిపిలోకి వెళితే ఆయన అనుచరులుగా భావిస్తున్న వారు కూడా టిడిపి పంచన చేరే అవకాశం ఉందని పుకార్లు రేగుతున్నాయి.కాగ వఆఆయన వెంట వైసిపిలోని బలమైన నేతలే వెళ్ళే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది. కాగా నియోజకవర్గాలను జిల్లా అధ్యక్షుడు, రీజినల్ నేతలు కలిసి మాట్లాడి అక్కడ అసంతృప్తులు లేకుండా చూడాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల ఉన్నాయి. ఆయా నియోజకవర్గాలలోని గ్రామాలలో సైతం అక్కడక్కడ నేతల మధ్య అసంతృప్తి కనిపిస్తుంది. ప్రభుత్వంపై అసంతృప్తి లేకపోయినా స్థానిక నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నట్లు సర్వే నివేదికల ద్వార వెల్లడైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా త్వరలోనే అవి సమసి పోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా,నియోజకవర్గాలలో బలంగా ఉన్న వైసిపిని ఢీ కొట్టాలంటే అన్నీ పార్టీలు కలిసి పోటీ చేయాలని పొత్తులు కూడా పెట్టుకుంటున్నారని ఆమేరకు ఎంత మంది కలిసి వచ్చినా వైసిపిని ఢీ కొట్టలేరన్న సంకేతాన్ని కేడర్‌లో కలిపించాలని కూడా వైఎస్ జగన్మోహనరెడ్డి సూచించినట్లుగా తెలుస్తోంది. ఈ విషయంలో ఎవరు ఏ పొరపాటు చేయవద్దని ఎన్నికల సమయానికి అందరు బలోపేతం కావాలని లేని పక్షంలో ఎవరికి టిక్కెట్ ఇస్తే గెలుస్తారో వారికే టిక్కెట్లు ఇస్తానని కుండ బద్దలు కొట్టడంతో పాటుగా వారికే సీట్లు కేటాయిస్తున్నారు.

**ఎవరి టిక్కెట్లు ప్రకటించలేదు : చంద్రబాబు**

టిడిపి కొందరికి టిక్కెట్లు ఖరారు చేసిందన్న ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని టిడిపి అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించిన నేపథ్యంలో మళ్ళీ కొందరు ఆశా వహుల్లో ఆశలు చిగురించాయి. కాగా, పల్నాడులో యువగళంలో సభలలో నారాలోకేస్ ప్రకటించిన విధంగా కాకుండా టిడిపి మళ్ళీ పునరాలోచన చేస్తుందా..? అన్న భావన వ్యక్తమవుతోంది. జిల్లాలోని సీట్ల విషయంలో తర్జన భర్జన పడుతోన్న నేపధ్యంలో నారాలోకేస్ సీట్ల ను కన్ఫాం చేస్తూ మీటింగులలో వ్యాఖ్యానించారు. అందరు కూడా పాత కాపులకే మళ్ళీ సీట్లు ఇవ్వనున్నారన్న భరోసాతో ఉన్నారు. అయితే చంద్రబాబు ను కొన్ని గంటల్లో అరెస్టు చేస్తారనగా నంద్యాల పర్యటనలో అధినేత చంద్రబాబు వ్యాఖ్యలతో సీట్ల లొల్లి మళ్ళీ మొదటికి వచ్చింది. ఏది ఏమైనా సర్వేల ఆధారంగానే సీట్లు ఉంటాయన్న టిడిపి అధినేత తేల్చి చెప్పిన నేథ్యంలో టిడిపి ఇన్‌చార్జులలో మళ్ళీ గుబులు రేగుతోంది. ఇదిలావుండగా, అదే విధంగా జనసేనతో ఎన్నికల రణ క్షేత్రంలోకి దిగుతోన్న టిడిపి, జనసేన కారణంగా జిల్లాలో ఏ సీటు త్యాగం చేయవలిసివస్తుందోనన్న ఆందోళన కూడా వారిలో ఉంది. ఇక జిల్లాలో కాంగ్రెస్, బిజేపిలు నామ మాత్రంగానే ఉండే అవకాశం ఉంది.

## ఏపీఎంఆర్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా తలారి నానిని అభినందించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

ఏపీ ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా తలారి నానిని రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి తలారి నాని నియామకాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా తలారి నానిని అభినందించి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న తలారి నానికి మాదిగ పోరాట సమితి పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా వెన్నుకోవటం మాదిగల కి ఒక అదృష్టంగా భావిస్తున్నాను. అంతేకాక ఉద్యమాల లో కీలక పాత్ర పోషిస్తూ జాతి కోసం అహర్నిశలు పనిచేసిన తలారి నానిని అభినందిస్తూ మునుముందు తలారి నాని అనేకమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను, మరీ ముఖ్యంగా రానున్న రోజుల్లో తలారి నానికి మా యొక్క అండదండలు మా యొక్క పూర్తి మద్దతు ఉంటుందని తరారి నాని చేసే ప్రతి కార్యక్రమంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మనస్ఫూర్తిగా మాట ఇస్తూ ఉన్నాను. ఈ సందర్భంగా తలారి నాని మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన సందర్భంగా నా రాజకీయ గురువులు నాకు ఇంత పెద్ద పదవి రావటానికి సహకరించిన నరసరావుపేట శాసనసభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి అలాగే నాకు సహాయ సహకారాలు అందిస్తూ ఉన్న మా నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేసి వైఎస్ఆర్సీపి ప్రభుత్వాన్ని గెలిపించి మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే దిశగా నేను పని చేస్తానని ఎమ్మెల్యేకి మాట ఇస్తున్నానని తలారి నాని అన్నారు. అంతేకాక ఇప్పటివరకు పేపర్ ద్వారా స్వయంగా సోషల్ మీడియా ద్వారా నాకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అతి త్వరలో నా యొక్క ప్రమాణ స్వీకారం ఉంటుందని మాదిగ జాతి పెద్దలందరినీ స్వయంగా కలుస్తానని మీడియా ద్వారా మీకు తెలియజేస్తున్నాము.

## యువకుల్లో క్రీడా స్ఫూర్తి నింపాలి నల్లపాటి రాము




నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావు పేట నియోజకవర్గ యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు నరసరావుపేటలోని డి వి అర్ క్రీడా ప్రాంగణంలో నల్లపాటి ఆర్మీ ఆధ్వర్యంలో నల్లపాటి ప్రీమియర్ లీగ్ పేరున నియోజకవర్గ స్థాయిలో వారం రోజులుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారానికి చివరి దశకు చేరుకుంది. నల్లపాటి ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ లో పమిడిపాడు వర్సెస్ 26%ష్ట్ర% వార్డ్ జట్లు పోటా పోటీగా తలపడ్డాయి ఈ టోర్నమెంట్ లో 30 జట్లు గత ఏడు రోజులుగా ఎంతో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ నల్లపాటి ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ లో మొదటి విజేతగా నిలిచిన 26%ష్ట్ర% వార్డ్ జట్టుకు రూ. 25000/- ల నగదు బహుమతి రన్నర్ గా నిలిచిన పమిడిపాడు జట్టు కి 15000/- నగదు బహుమతి ని నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అందజేశారు. నల్లపాటి ప్రీమియర్ లీగ్” మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ బహుమతులు ప్రదానం చేయటానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా అధ్యక్షులు వినుకొండ మాజీ శాసన సభ్యులు జీవీ. ఆంజనేయులు,నరసరావుపేట టీడీపీ ఇంచార్జ్ డా. చదలవాడ అరవింద్ బాబు,టీడీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి గోనుగొంట్ల కోటేశ్వరరావు,రాష్ట్ర హెచ్ ఆర్ డి సభ్యులు వల్లపు నాగేశ్వరావు,రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నవ షరీఫ్ గారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొడ్డపాటి పేరయ్య ,టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిది కనుమూరి లక్ష్మి ,పెద్దారెడ్డి పాలెం గ్రామ సర్పంచ్ రామారావు,టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు గొట్టిపాటి జనార్ధన్ , జొన్నలగడ్డ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ,పమిడిపాడు టీడీపీ సీనియర్ నాయకుడు లాం కోటేశ్వరరావు ,ఇక్కుర్తి గ్రామ మాజీ ఎంపీటీసీ కనుమూరి రమేష్ ,ఇక్కుర్తి గ్రామ మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్ కూరపాటి శ్రీనివాస్ రావు ,టీడీపీ సీనియర్ నాయకులు రాఘవులు హాజరు అయ్యారు.

# మనసున్న మారాజు మల్లెల రాజేష్‌నాయుడు

- తండ్రిని కోల్పోయిన చిన్నారులకు అండగా
- రూ.1,00,000(లక్షరూపాయల) ఆర్థిక సాయాన్ని అందజేసిన మల్లెల
- చిన్నారుల చదువులకు అయ్యే ఖర్చు భరిస్తానని హామీ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట: నిరుపేదలకు అండగా నేనున్నానంటూ అభయమిస్తూ మనసున్న మారాజుగా చిలకలూరిపేట ప్రజల ప్రేమాభిమానాలను చూరగొంటున్నారు వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు. ఆపదలో ఉన్నవారికి పెద్ద దిక్కులా వ్యవహరిస్తూ ప్రజలతోనే ఈ జీవితం.. ప్రజాసేవకే అంకితం అని ముందుకు సాగుతున్నారు. అందుకు నిదర్శనంగా రాజేష్‌నాయుడు చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు నిలుస్తున్నాయి. తాజాగా చిలకలూరిపేట పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన మద్దుమాల కోటయ్య కుమారుడు నరేష్ బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతనికి భార్య, ఆరు సంవత్సరాల వయసు ఉన్న బాబు, నాలుగు సంవత్సరాల వయసు ఉన్న పాప ఉన్నారు. చిన్నవయసులోనే నరేష్ అకాలమృతిని ఆ కుటుంబం జీర్ణించుకోలేకపోయింది. పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబం దిక్కతోచని స్థితిలోకి వెళ్లింది. ముక్కుపచ్చాలారని చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఆ కుటుంబం కష్టాన్ని చూసిన రాజేష్‌నాయుడు మనసు చలించిపోయింది. శుక్రవారం నరేష్ నివాసగృహానికి వెళ్లి పెద్దలందరితో చర్చించి పిల్లల భవిష్యత్తు కోసం రూ. 1,00,00(లక్షరూపాయలు)లి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేందుకు సాయం అందించారు. అంతే కాదు.. వారి చదువులకు అయ్యే ఖర్చు తానే భరిస్తానని.. నరేష్ భార్యకు ఉపాధి కల్పిస్తానని మాట ఇచ్చారు. ఆ కుటుంబం రాజేష్‌నాయుడుకి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మద్దుమాల నరేష్ తండ్రి మద్దుమాల కోటయ్య, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ దరియావలి, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, పంగులూరి వెంగళరాయుడు, బండారు జయ, మైలా రాజేష్, నాయకులు కొచ్చర్ల చిన్నా, కొచ్చర్ల జాన్సన్, బండారు వీరయ్య, బండారు జయకుమార్, మద్దిరాల సాల్మన్, జమ్మలమడక కనకరాజు, గుమ్మడి వెంకటేశ్వర్లు, కందుల సుబ్బయ్య, చెల్లి రాంబాబు, చెల్లి విజయరాజు, మూకిరి కోటి తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 క్యాంపు నిర్వహణ



వినుకొండ, మేజర్‌న్యూస్

ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల్ని మరింత చేరువ చేసేందుకు శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమం ప్రారంభించామని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలకు వారి ఇంటి ముంగిటిలోనే పరిష్కారాన్ని, వైద్య సేవల్ని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్సల వ్యయం పరిమితిని సీఎం జగనన్న రూ. 25 లక్షలకు పెంచారని అన్నారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన సందర్భాలలో నెట్వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తారు. ఈ బాధ్యతను పూర్తిగా ఫ్యామిలీ డాక్టర్, సీహెచ్‌ఓలు, ఎఎన్‌ఎంలు తీసుకుంటారని అన్నారు. చికిత్స అనంతరం పేషెంట్లకు అవసరమైన కన్సల్టేషన్ సేవల తో పాటు అవసరమైన మందుల్ని కూడా వారికి అందజేస్తార న్నారు. వైద్య ఆరోగ్య సేవల్ని అందించే విషయంలో ఏ ఒక్క గ్రామాన్ని వదిలి పెట్టరాదన్న లక్ష్యాన్ని నిర్ణయించు కున్నట్లు వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేషెంట్లందరినీ ఆరోగ్య శిబిరాల నుండి సిహెచ్వోలు, ఏఎన్ఎంలు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులలోని ఆరోగ్యమిత్రల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేలా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తీసు కుంటుందన్నారు. రెండోదశ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ఇళ్లల్లో ఉన్న దీర్ఘకాలిక రోగులు, గర్భవతులు, బాలింతలతో పాటు ప్రసవానంతర శిశు సంరక్షణ సేవలు, అన్ని వయస్సుల వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవల్ని అందించనున్నారని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ స్థాయి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట అంజుమన్- ఎ-సున్నియా మసీదు పునర్నిర్మాణ శంకుస్థాపన





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఉన్న అంజుమన్-ఎ-సున్నియా మసీదు పునర్నిర్మాణ శంఖుస్థాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వ యకర్త మల్లెల రాజేష్‌నాయుడు మసీదు పునర్నిర్మాణానికి పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని ఇటీవలే ప్రకటించడమే కాదు.. సత్వరమే పనులు మొదలయ్యేలా కృషి చేశారు. దీంతో మసీదు కమిటీ గౌరవా ధ్యక్షు లు, మైనార్టీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి ఆధ్వర్యంలో మసీదు పునర్నిర్మాణ శంఖుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమానికి మల్లెల రాజేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజుమన్-ఎ-సున్ని యా మసీదు కమిటీ సభ్యులు రాజేష్ నాయుడు సేవాగుణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాట ఇవ్వడమే కాదు.. ఇచ్చిన మాటకు కట్టుబడి మసీదు పునర్నిర్మాణానికి సహకరించిన మహోన్నత వ్యక్తి రాజేష్ నాయుడని కొనియాడారు. ఎవరైతే మసీదు పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించారో వారికి సుభాని నగర్, సుబ్బయ్యతోట, రాగన్నపాలెం, గుండయ్యతోటకు చెందిన ముస్లిం ప్రజానీకం మొత్తం ఏకాభిప్రాయంతో తీర్మానించుకుందని దాని ప్రకారం పార్టీలకు అతీతం గా మల్లెల రాజేష్ వెంటే ముస్లిం సమాజమంతా నడుస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆరా సర్వే సంస్థ అధినేత మస్తాన్ , 13వ వార్డు కౌన్సిలర్ షేక్ మీరాబిసుభాని, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, 24వ వార్డు కౌన్సిలర్ షేక్ కరి ముల్లా, 29వ వార్డు కౌన్సిలర్ యూసుఫ్ అలి, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, నాయకులు పంగు లూరి వెంగళరా యుడు, మసీదు కమిటీ ప్రెసిడెంట్ జహీరుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, సెక్రటరీలు సైదా, బాజాని, కోస్టల్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ షకూ ర్షా, షేక్ బహదూర్, షరీఫ్ మాస్టర్, బాబావలి మేస్త్రి, పైలెట్ మస్తాన్‌వలి, బాజిషహీద్ బాబా, ఆర్టీసీ కరిముల్లా, పైలెట్ మస్తాన్‌వలి సుభానినగర్, సుబ్బయ్యతోట, రాగన్నపాలెం, గుండయ్యతోటకు చెందిన ముస్లిం పెద్దలు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# రాచుమల్ల బ్రహ్మారెడ్డి అరెస్టు చేయాలి

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు




నరసరావుపేట మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణానికి చెందిన జె బి ఆర్ ఆటో ఫైనాన్స్ యజమాని మరియు సుబాబుల్ తోటల కొనుగోలుదారుడైన రాచుమల్ల బ్రహ్మారెడ్డి వద్ద సుబాబుల్ తోటలు కొట్టే పని నిమిత్తం, బాపట్ల జిల్లా చుండూరు మండలం, మండూరు గ్రామ యానాది కులానికి చెందిన ముఠామేస్త్రి వెంకటేశ్వర్లు వారి కులస్తులైన 12 కుటుంబాల వారితో కలసి బ్రహ్మ రెడ్డి వద్ద ఒక సంవత్సర కాలంగా పనిచేస్తున్నారు. ఆ సందర్భంగా ఒక్కో జంటకు లక్ష రూపాయలు చొప్పున 14 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. ఒంగోలు పరిసర ప్రాంతాల్లో పని అయిపోయిన తరువాత, బ్రహ్మ రెడ్డి వెంకటేశ్వర్లు ముఠాను చిలకలూరిపేట మండలం కమ్మవారి పాలెం గ్రామ కమ్మ కులస్తుడైన కిలారి అనీల్ వద్ద ఉంచి పని చేయిస్తున్నాడు. ఈ క్రమంలో ముఠాలోని కొందరు పనిచేయలేక వెళ్లిపోయారు. మరికొందరు బ్రహ్మారెడ్డికి ఇవ్వాల్సిన డబ్బులు కట్టివెళ్ళారు. కూలీలు తక్కువగా ఉండటం వలన బ్రహ్మారెడ్డి చెప్పిన సమయానికి వెంకటేశ్వర్లు లోడ్లను అందించలేక పోయాడు. డిసెంబర్ 23న వెంకటేశ్వర్లు తన కుమారుడు ప్రశాంత్, ముఠాలోని మరొకరిని తీసుకొని ఒంగోలు బ్రహ్మారెడ్డి ఆఫీస్ వెళ్ళాడు. లెక్కలు చూపించాడు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి వెంకటేశ్వర్లును దుర్భాషలాడాడు. కూలీలను తెచ్చి పని చేయించు. లేదంటే నాకు ఇవ్వవలసిన పన్నెండు లక్షల అరవై వేలరూపాయలు కట్టివెళ్ళు అని బెదిరించాడు. ఆ సందర్భంగా ఎనిమిది ఖాళీ ప్రామిసరీ నోట్ల మీద బలవంతంగా సంతకాలు పెట్టించుకున్నాడు. కొత్తగా కూలీలను తెచ్చుకునేందుకు 30 వేలు ఇవ్వమని వేడుకున్నా కనికరించలేదు. మర్యాదగా నా డబ్బులు ఇచ్చి వెళ్ళు. లేదా నీ సంగతి చూస్తానని బెదిరించాడు. దాంతో మనస్తాపం చెందిన వెంకటేశ్వర్లు అదే రోజు ఇంటికి వచ్చి తన భార్య పిల్లలకు జరిగిన విషయం చెప్పి బాధపడ్డాడు. 26- 12-2023 తెల్లవారుజామున వారి నివాసాల పక్కనే ఉన్న వేపచెట్టుకు చీరతో ఉరివేసుకొని చనిపోయాడు. బ్రహ్మారెడ్డి చేసిన వత్తిడి కారణంగా తన భర్త మనస్థాపానికి గురై బలవన్మరణం చెందాడని వెంకటేశ్వర్లు భార్య దత్తాద్రి చిలకలూరిపేట రూరల్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆమె ఫిర్యాదును తిరస్కరించారు. 174 సెక్షన్ కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత సెక్షన్ మారుస్తామన్నారు.నేటికి 20 రోజులు గడిచినా సెక్షన్లు మార్చలేదు సరికదా, కనీసం వెంకటేశ్వర్లు మృతికి కారకుడైన బ్రహ్మారెడ్డి సైతం స్టేషన్ కి పిలిపించి విచారించలేదు. పైగా బ్రహ్మారెడ్డి బలవంతుడు. ధనవంతుడు. అధికారపార్టీ అండదండలు ఉన్నవాడు. కనుక ఈ కేసులో రాజీపడమని కొందరు యానాది, ఎరుకల సంఘాల దళారులను పంపించి బెదిరించారు. చిలకలూరిపేట రూరల్ పోలీసు అధికారుల నిర్లక్ష్య వైఖరిని, బ్రహ్మారెడ్డితో వారు కుమ్మక్కై బాధితులకు చేస్తున్న అన్యాయాన్ని ఖండిస్తూ కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ మాట్లాడుతూ యానాది యువకుడు వెంకటేశ్వర్లు బలవన్మరణానికి కారకుడైన బ్రహ్మారెడ్డి పై 306 ఐ పి సి, మరియు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సెక్షన్లను అమలుపరచి అతనిని వెంటనే అరెస్ట్ చేయాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ కేసులో రాజీ చేసుకోవాలని దళారులను పంపించి బాధితులను బెదిరిస్తున్న రూరల్ ఎస్ఐ,సిఐల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్ పి లను కలిసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో కులనిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్న ప్రసాద్, సహాయ కార్యదర్శి జక్కా బ్రహ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు జంపాల దుర్గా,సి హెచ్ రాజశేఖర్,ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కంబాల ఏడుకొండలు,సి ఐ టి యు నాయకులు సిలార్,కె ఎన్ పి ఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఓర్సు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : రామచంద్రారెడ్డి




మాచర్ల, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలతో కలసి అధికారంలోకి రావడం ఖాయమని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మాచర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం విజయవాడలో కాంగ్రెస్ రావాలి అనే కార్యక్రమం జరిగిందని, కార్యక్రమంలో దాదాపు 150 మంది పార్టీ కార్యవర్గ సభ్యుల సలహాలు సూచనలను ఠాగూర్ అడిగి తెలుసుకున్నారని, బిజెపి పోవాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు వెళ్దామని ఠాగూర్ తెలిపినట్లు రామచంద్రారెడ్డి వివరించారు. రాష్ట్రంలో బిజెపి మిత్రపక్షాలైన టిడిపి, వైసిపి, జనసేన కేంద్రంలో కలిసి పనిచేస్తూ, రాష్ట్రంలో నాటకాలు ఆడుతున్నాయని, రాష్ట్రంలో ఆ పార్టీలకి ఓటు వేస్తే అది నేరుగా బిజెపికి వేసినట్లేనని, రాష్ట్ర అభివృద్ధికి అది తీవ్ర అన్యాయం చేసినట్లని, రాష్ట్ర అభివృద్ధికి మూల స్తంభాలైన ప్రత్యేక హోదా, విభజన హామీలు, రాష్ట్రరాజధాని,పోలవరం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ మొదలగు కార్యక్రమాలను ముందుకు తీసుకెల్లటం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబు సత్యనారాయణ, రాగిడిప్రతాప్, కొమ్ము కోటేశ్వరరావు, సుభాని, బాలునాయక్ పాల్గొన్నారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో వివేకానంద, ఎల్లాప్రగడ జయంతి



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్

మండలంలోని మురికిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం, జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో వివేకానంద, మరియు ఎల్లాప్రగఢ సుబ్బారావు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక డివిజన్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఏ.గురులింగం అతిధిలుగా పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మిక గురువుగా వివేకానందుడు భారత దేశ పేరు ప్రతిష్టలు పెంచిన తీరును ఏ.గురులింగం వివరించారు. అలాగే ఎల్లాప్రగడ సుబ్బారావు వైద్య, ఔషధ రంగంలో చేసిన సేవలు గురించి బుజ్జిబాబు మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథ అవస్యకత గురించి శ్రీనివాసరెడ్డి విద్యార్థులకి అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు క్విజ్ పోటీ నిర్వహించి విజేతలైన విద్యార్థినులకు జెవివి ప్రచురణల "బ్రూనో బలిదానం" పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు జెర్రిపోతుల బుల్లిబాబు, వడ్లన చంద్రం పాల్గొన్నారు.

## చార్లెస్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

సంక్రాంతి అంటే నూతన క్రాంతి అని, సెయింట్ చార్లెస్ పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్. మేరీ విమల అన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ విశిష్టత గురించి ఆమె ఘనంగా వివరించారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు సి.హెచ్. సుబ్బారావు మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ, మకర కనుమ విశిష్టత గురించి వివరించారు. తదనంతరం గోమాతను పూజించారు. హరిదాసుల కీర్తనలు అలరించాయి. విద్యార్థిచే హరిదాసు వేషం వేయించారు. గాలిపటాలు ఎగురవేశారు. పల్లెటూరి వాతావరణంల మైమరిపించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్. సుందరి, అంతోనమ్మ, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, బ్రహ్మ,హిమబిందు, శివకుమారి, అరుణ, ఇందిరా, లలిత, అంజయ్య సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీలో

# నేషనల్ యూత్ డే



నరసరావుపేట మేజర్ న్యూస్: స్థానిక కేశానుపల్లిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని "నేషనల్ యూత్ డే" మరియు సంక్రాంతి సంబరాలు శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్జి నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ స్వామి వివేకానంద యొక్క గొప్పతనం గురించి కొనియాదారు. స్వామి వివేకానంద యొక్క ప్రచురణల గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారని, ఈ వ్యాస రచన పోటీలలో సుమారు 80 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు మరియు సంక్రాంతి సంబరాలకు గాను కళాశాలలోని రంగోళి పోటీలు, భోగి మంటలు. భోగిపళ్ళు, గంగిరెద్దుల ఆట కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సంప్రదాయ వస్త్ర ధారణ అందరినీ అలరించాయని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన కళాశాల చైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి యేటా లాగానే ఈ సంవత్సరం కూడా కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందదాయకమని మరియు అదే రోజున సంక్రాంతి సంబరాలు కూడా జరగడం విశేషమని తెలియజేశారు. విద్యార్థులందరు స్వామి వివేకానంద జీవితచరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు తదుపరి వ్యాస రచన మరియు సంక్రాంతి ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తమ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం మరియు సంక్రాంతి సంబరాలు ఒకేసారి ఒకరోజు జరగడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులందరూ చదువుతో పాటు ఆధ్యాత్మికంగా మరియు సామాజికంగా కూడా ఎదగాలని సూచించారు మరియు ఈ సంక్రాంతి సెలవులు విద్యార్థులకు చాలా సంతోషంగా గడవాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ తెలియజేశారు. ఈ కళాశాల అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయవరంలో వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ ఎక్సర్సైజ్



మాచర్ల రూరల్, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని రాయవరం గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ ఎక్సర్సైజ్ కార్యక్రమం చేస్తున్నట్లు బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా గ్రామానికి బోర్లు బావులు వర్షాలు మరియు కాలువ ద్వారా ఎన్ని లక్షల నీరు అందుబాటులో ఉంటుందో తెలుస్తుందన్నారు. అలాగే గ్రామంలోని మనుషులకు పశువులకు పొలాలకు ఎన్ని లక్షల లీటర్ల నీరు అవసరం ఉంటుందో తెలుస్తుందన్నారు. గ్రామంలో సంవత్సరం మొత్తానికి అవసరమయ్యే నీరు కంటే అందుబాటులో ఉన్న నీరు ఎక్కువ ఉంటే వాటిని సంరక్షణ చేసే పద్ధతులు, సంవత్సరం మొత్తానికి అవసరమయ్యే నీరు కంటే ఉన్న నీరు తక్కువ ఉంటే చేపట్టవలసిన జాగ్రత్తలు ఈ కార్యక్రమం ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ మూడు నిర్మించామని, అలాగే రెండు రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్టేషన్లు నిర్మించామని, ఎస్సీ కాలనీలో 81 కుటుంబాలకు ట్యాప్ స్టాండ్ ల ద్వారా నీరందిస్తున్నామని, ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లల కొరకు హ్యాండ్ వాష్ స్టేషన్ నిర్మాణానికి ప్రపోజల్స్ పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఫ్ లక్ష్మణ్ రావు, వాలంటీర్స్ రోజా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బేరింగ్ మౌలాలికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పురపాలకసంఘం 10వ వార్డు కౌన్సిలర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూ రిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లెల రాజేష్ నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలు మౌలాలి చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. యడ్లపాడు మండల వైయస్సార్సీపీ అధ్యక్షులు ఘంటా శంకర్, సీనియర్ నాయకులు చల్లా విఘ్నేశ్వర రెడ్డి, పొంగునూరు వెంగళ రాయుడు, వివిధ హొదాలలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన ఊరు... మన రాజేష్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని సంజీవనగర్ సండే స్కూలు చర్చి పిల్లలు ప్రైజ్ ది లార్డ్ అంటూ వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడుని కలసి సందడి చేశారు. శుక్రవారం సంజీవనగర్ ప్రాంతానికి వెళ్లిన రాజేష్‌నాయుడుతో సండే స్కూలు పిల్లలు ఫొటోలు దిగి మురిసిపోయారు. రాజేష్‌నాయుడు కూడా చిన్నారులతో కలసి చిరునవ్వులు చిందించారు. అందరినీ ఆప్యాయంగా పలుకరించి ఆశీస్సులు అందజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర ర త్నాకెర్ శుక్రవారం సత్తెనపల్లి పట్టణం, వడ్డవల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 13వ సచివాలయం ఏరియాలోని వివిధ ప్రాంతములలో ఇంటింటికి తిరిగి ఫ్రైడే -డ్రైడే కార్యక్రమము జరిగే తీరును ఏరిశీలించి ప్రజలకు తగు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వలు దోమల'కు పుట్టినిల్లు... ఇంటిలోపల, ఇంటి బయటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల వలన కీటక జనిత వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ, చికెనగునా, లేదదు వాపు, బోదకాలు వ్యాధులు వ్యాప్తి చెందు తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే. డ్రైడే కార్యక్రమం నందు సచివాలయం ఆరోగ్య సిబ్బంది, శానిటరీ సిబ్బంది, మలేరియా సిబ్బంది పాల్గొని ఇంటింటికి తిరిగి దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజల భాగస్వామ్యం తప్పని సరి అని తెలియజేశారు.ఈ కార్యక్రమములో పట్టణ మలేరియా సూపర్వైజర్లు బి రోశయ్య, వై రాజేష్ పాల్, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సెక్రటేరియలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్ల మున్సిపాలిటీకి 8వ ర్యాంక్



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

స్వచ్ఛ సర్వేక్షన్ 2023 ర్యాంకింగ్‌లో మాచర్ల మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు, పల్నాడు జిల్లా స్థాయిలో 1 వ ర్యాంకు వచ్చిందని కమిషనర్ ఇవి రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా రమణబాబు మాట్లాడుతూ క్లీన్ మాచర్ల గ్రీన్ మాచర్ల అనే నినాదమే ఈ అవార్డుకు కారణం అని, జాతీయ స్థాయి స్కోచ్ అవార్డ్ మరియు జిల్లా స్థాయి అవార్డులు మరవకముందే మాచర్ల పురపాలక సంఘానికి స్వచ్ఛ సర్వేక్షన్ 2023 ర్యాంకింగ్ లలో రాష్ట్రస్థాయి లో 8వ ర్యాంక్, పల్నాడు జిల్లలో 1 వ ర్యాంక్ రావడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో 93 మునిసి పాలిటీలు పోటీపడగా మాచర్ల మునిసిపా లిటి 8వ ర్యాంక్ కైవసం చేసుకుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులను ఆయా మునిసిపాలిటిలలో జరిగే చెత్త సేకరణ, తడి, పొడి, హానికర చెత్తలను వేరు చేయడం, తడి చెత్తను కంపోస్ట్ చేయండం, పొడి చెత్తను రీసైకిల్ చేయడం, పారిశుధ్య నిర్వహణ, కాలువల్లో పూడికతీత, ప్లాస్టిక్ నివారణ తదితర అంశాల ఆధారంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయాలలో మాచెర్ల పురపాలక సంఘం మెరుగైన పనితీరును ప్రదర్శించడంతో పల్నాడు జిల్లాలోనే మొదటి ర్యాంక్ రావడం జరిగిందన్నారు. మాచర్ల మునిసిపాలిటి 25 ఎకరాల డంపింగ్ యార్డ్, దానిలో 5 ఎకరాల విన్ డ్రో కంపోస్ట్ ప్లాంట్ లను కలిగియున్నదని, రాష్ట్రములోనే మొదటి సరిగా 2 GTS (గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్)లు నిర్మించడం జరిగిందని. నిత్యం 134 మంది సానిటరీ వర్కర్లు(స్వచ్ఛ సైనికులు) చెత్త సేకరణ, చెత్తను వేరుచేయడం, 7 మునిసిపల్ వాహనాలలో తరలించడం, కాలువలు శుభ్ర పరచడం చేయడం జరుగుతుందని, అంతే కాకుండా రాత్రి సమయంలో పట్టణంలో రోడ్లను శుభ్రం చేయడం జరుగుతుందని, ఈ పనులను ఏఈలు, సానిటరీ ఇన్స్ పెక్టర్, 16 మంది వార్డు సానిటరీ కార్యదర్శులు పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో మాచర్ల పురపాలక సంఘ అధికారులు ఎన్నడు నిర్లక్ష్యం వహించలేదని, పారిశుద్ధ్యం ఫిర్యాదులు సమస్యల పరిష్కరణ ఇతర సేవలు అందించడంలోనూ ముందే ఉండడం తో మున్సిపల్ పనితీరు గతంలో కన్నా మెరుగుపడిం దన్నారు. పోటీ ఏదైనా, ఎక్కడైనా సరే నేను నా టీమ్ క్లీన్ మాచర్ల గ్రీన్ మాచర్ల అనే నినాదమే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేయడంతో పాటు పురప్రజల సహకారం తో మంచి ర్యాంక్ వచ్చిందని తెలిపారు. పట్టణాన్ని సుందరవనంగా చేయటంలో భాగం గా ఘన వ్యర్థాల నిర్వహణ కోసం పట్టణంలో 1 FSTP(ఫీకల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్), 1 STP(సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్)ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయడం జరిగిందని కమిషనర్ రమణబాబు తెలిపారు. ముఖ్యంగా మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్రయువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ప్రోతాహం ఎంతగానో ఉందని కమిషనర్ రమణ బాబు తెలిపారు. అదేవిధంగా పురపాలక సంఘం చేసిన సేవలకు గుర్తించి స్వచ్ఛ సర్వేక్షన్ - 2023 ర్యాంకింగ్ లలో రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంక్ రావడం, జాతీయ స్థాయిలో స్కాచ్ అవార్డు-2023 రావడంలో మాచర్ల పుర ప్రజలు సహకారం మరువలేనిదని, ఇంకా మునుముందు ఎన్నో సేవలు చేసి మాచర్ల పురపాలక సంఘాన్ని ప్రథమ స్థానంలో నిలుపు తామని, వెనకబడిన ప్రాంతం అయినా మాచర్ల పురపాలక సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయిలలో మంచి ర్యాంక్ లు సాధించడంలో మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, గౌరవ సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్లు, ఏఇ లు జాన్ శామ్యూల్, గౌత మి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంగయ్య, వార్డు సానిటరీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సానిటరీ వర్కర్స్ మరియు పుర ప్రజల సహకారం ఎంతో ఉందని ఆయన కొనియాడారు. అందరి సమిష్టి కృషితో మాచర్ల పురపాలక సంఘాన్ని మరింత గొప్ప స్థానానికి తీసుకెళ్తామని కమిషనర్ రమణబాబు తెలియజేశారు.

## పి డి పి ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



వినుకొండ, మేజర్‌న్యూస్

పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్. రి.జి.నె ం:319/23. ఆధ్వర్యంలో జిల్లా లోనీ వినుకొండ నియోజకవర్గ పరిధిలోని, మండలాలలో సేవ చేయుచున్న పాస్టర్లు అందరూ నియోజకవర్గంలో ఉప్పలపాడు గ్రామం, యేసయ్యా సన్నిధి ప్రార్ధనా మందిరంలో జరిగిన సమావేశం నిర్వహించారు. కార్యక్రమము పల్నాడు డిస్టిక్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ జిల్లా తరఫున వినుకొండ నియోజకవర్గం రెవ : నంబుల వెంకటేశ్వర్లు ( ప్రేమా నిధి ) నియోజకవర్గ ఇన్చార్జిగా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా. రెవ : అమృత పూడి పాపారావు ( యెహోషువ ) ని ఎన్నిక చేసినారు. త్వరలోనే మండలాలలో జిల్లా తరఫున కమిటీలుగా చేయాలని తెలిపినారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ . బిషప్ :డా! గంజికుంట జయప్రకాష్ . నియోజకవర్గంలో సేవకులు అందరూ ఐక్యమ త్యముగా ఉండి కొనసాగాలని కోరుతూ కొన్ని ఆత్మీయ సంగతులు సూచ నలు సేవకులకు తెలిపినారు. జిల్లా జనరల్ సెక్రెటరీ రెవ :జి. ప్రకాష్ ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెవ : గ్రంధి శ్రీనివాసులు , జిల్లా సలహాదారులు. రెవ : వర్ల రాంబాబు , రెవ : పందిటి సీమోను . స్థానిక కమిటీ సభ్యులు.పాస్టర్. సాల్మన్ రాజు . పాస్టర్. పి.సంజీవయ్య . పాస్టర్. కె.సుందర్ రావు , పాస్టర్. పి .గాలయ్య గారు. పాస్టర్. కె.జాషువా . తదితరులు.నియోజకవర్గ పాస్టర్లు పాల్గొని. జిల్లా. ప్రెసిడెంట్ ని కమిటీని.అభినందించి సత్కరించారు.

## వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పథకాలన్న ముడేల



పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్

జనవరి 12 - మండల పరిషత్ సాధారణ సమావేశం ఎంపీపి శ్రీమతి అల్లు సత్యవతి,ముడేల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముడేల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకువచ్చి వాళ్లంటీర్ల ద్వారా ఇంటి ఇంటికి సంక్షేమ పథకాలను కుల మతలకు అతీతంగా ఇంటి వద్దకే ప్రతీ నెల మొదటి తారీకునే అవ్వ తాతలకు పెన్షన్ అందించటం జరుగుతుంది.జగన్నన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందించి,జగన్నన్న గోరుముద్ద కింద అంగన్ వాడిల ద్వారా పోషకాహారము బాలింతలుకు,గర్భిణిలకు అందించిన జగన్ననకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇదే విధంగా మండలంలోని అన్ని గ్రామలకు సిసి రోడ్డులు,సచివాలయాలు,అరేబికే,హెల్త్ సెంటర్ లు నిర్మించారు.ఇంకా మెరుగైన సేవలు అందించాలని మండలంలోని సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ జి కాశయ్య,వైస్ ఎంపిపి సాతులూరి బాబు,అన్ని గ్రామాల ఎంపీటిసి లు,సర్పంచ్ లు,మండల అధికారులు,పంచాయతి సెక్రటరీలు పాల్గొన్నారు.

# సంకురాత్రి పాడులో వైద్య శిబిరం



నాదెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని సంకురాత్రి పాడు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష - 2 కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ నాయకులు జెట్టి బోళ్ళయ్య, మండల జెడ్పీటీసీ సభ్యులు కాట్రగడ్డ మస్తాన్ రావు, ఎంపీపీ తలతోటి రాణి తో కలిసి ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్ లను ఎంపిడిఓ జాకీర్ హుస్సేన్, అధికారులు ఆవిష్కరించారు. ఇందులో భాగంగా వైద్యులను సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ , ప్రజల చెంతకే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశం తో, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం గా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినీ నాయకత్వంలో గ్రామంలో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, 15 రోజుల ముందు నుండే వాలెంటిర్ లు, ఏఎంఎం లు, ఆశా వర్కర్లు ఇంటి ఇంటి సర్వే నిర్వహించారన్నారు. అవసరం అయిన వారికి ఈ శిబిరంలో చికిత్స అందించడం తో పాటు , ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత సేవలు అందించే విధంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో , సర్పంచ్ లు అల్లాడి రవి కుమార్, పేరుమాళ్ళపల్లి వెంకటే శ్వర్లు, మంగు ఏడుకొండలు , వైసీపీ నాయకులు కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీ




-ఆద్యంతం అన్నీ తానై నిర్వహించిన మంత్రి అంబటి
-రూ.2 లక్షల నగదు బహుమతిని అందుకున్న కుంకలగుంట గ్రామానికి చెందిన ఎం అశ్విని
-ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించిన మంత్రులు రోజా, అంబటి

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్:
రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన వైఎస్సార్ సంక్రాంతి గ్రామీణ ముగ్గుల పోటీలు అద్భుతంగా జరిగాయి. నియోజకవర్గంలోని పట్టణం, నాలుగు మండలాలకు చెందిన 25మంది పోటీదారులు పాల్గొన్నారు. రాష్ట్ర పర్యావరణ శాఖామంత్రి రోజా సెల్వమణి,ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజ శేఖర్, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకర రావు, గుంటూరు ఎఎంసి చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. పోటీల విజేతలకు పనిచేశారు. నియోజవర్గ స్థాయి ముగ్గుల పోటీల్లో నకరికల్లు మండలం కుంకల గుంట గ్రామానికి చెందిన ఏం అశ్విని రూ. రెండు లక్షలు బహుమతిని, రాజపాలెం మండలం అనుపాలెం గ్రామం సిహెచ్ వెంకాయమ్మ రూ. లక్షలు, నకరికల్లు మండలం నరసింగపాడు గ్రామానికి చెందిన ఆర్ సుబ్బులు రూ.50వేలు, చాగల్లు గ్రామానికి చెందిన కె.ప్రసన్న రూ.25 లక్షలు, పట్టణానికి చెందిన పి.పద్మావతికి కన్సోలేషన్ బహుమతి అందుకున్నారు.

ముగ్గుల పోటీలను పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హసంతి, పట్టణ జెసీఎస్ ఇంచార్జ్ కొనతం స్వాతి నిర్వహించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

మాచర్ల, మేజర్‌న్యూస్
స్వామి వివేకానంద ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని పల్నాడు జిల్లా ఓబీసీ మహిళా మండలి అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మి అన్నారు.స్వామి వివేకానంద162 వ జయంతిని పట్టణంలోని ఓబిసి జిల్లా మహిళా మండలి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంజర్ల లక్ష్మి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువకులు సమాజం కోసం, పేదప్రజల కోసం, దేశం కోసం త్యాగం, సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు నజీర్ భాష, గురజాల నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల,విజయ, డిబిఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి వై జక్రయ్య, గౌరవ అధ్యక్షులు కటకం రమణ మాచర్ల నియోజకవర్గం ఓబీసీ మహిళా మండల సెక్రెటరీ కే హరిత, తాళ్లపల్లి గోగుల రాజ్ యాదవ్ సుబ్బారావు పాల్గొన్నారు.

## తోపుడు బండ్ల పంపిణీ



నరసరావుపేట మేజర్ న్యూస్
నరసరావుపేటలో టీడీపీ పార్లమెంటు కార్యాలయ ఆవరణలో నేషనల్ యూత్ డే సందర్భంగా శుక్రవారం టీడీపీ యువనేత కడియాల లలిత్ చిరు వ్యాపారులకు 8 మందికి తోపుడు బండ్ల పంపిణీ చేశారు. ఈ సంధ్భంగా కడియాల లలిత్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదల బ్రతుకు బాగుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలు మరింత పేదరికంతో అల్లాడిపోతున్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి నేరుగా పేదల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని చెబుతున్నారు కానీ పేదల బ్రతుకులలో మాత్రం అభివృద్ధి అనేది కనపడటం లేదన్నారు.వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ పోతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## 108 గంగలలతో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు

వినుకొండ మేజర్ న్యూస్:
బోసుబొమ్మ సెంటర్ లోనున్న శంకర్ సత్సంగం లో 108 గంగలలతో శ్రీకృష్ణ స్వామికి ప్రత్యలపూజలు చేశారు.ధనుర్మాసం పురస్కరించుకుని వినుకొండ శంకర్ సత్సంగంలో నిర్వాహకులు తెలగంశెట్టి పావని దేవి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడు కి,అలాగే గోదాదేవి రంగనాయక స్వామి, ఆండాళ్ తల్లి లకు కొడరాయి పూజలు చేస్తూ 108 గంగాలలో పొంగ్గలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. ధనుర్మాసంలో 27వ రోజు కావటంతో ఈ ప్రత్యేక పూజలు చేశామని పావని పేర్కొన్నారు. గోదాదేవి ఆండాళ్ తల్లి ,వెంకటేశ్వర స్వామి ముగ్గు రూపంలో భక్తులు వేసిన బొమ్మలు ప్రత్యేకంగా నిలిచాయి.ఈ నెల 29వ రోజున



గోదాదేవి ఆండాళ్ తల్లి కల్యాణం భారీ ఎత్తున్న నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలగంశెట్టి పావని దేవి.అన్న రమాకోటయ్య. చితిరాళ్ల ప్రసాద్.మేడం అశోక్.దేవకి సుకన్య.చందలూరి సుబ్బారావులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ధర్నాకు జీవి మద్దత్తు



వినుకొండ మేజర్‌న్యూస్:
పట్టణంలోని సురేష్ మహల్ రోడ్డులోని అంగన్వాడి సమ్మె ఈరోజుకి 32వ రోజుకు చేరింది. కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు హాజరయ్యారు తమ మద్దతు తెలియజేశారు అందరికీ అంగన్వాడీలు చేసే సేవలు చాలా అమూల్యమైనవి పార్టీలకు అతీతంగా అంగన్వాడీలకు సంఘీభావం తెలియజేయడానికి అందరూ వస్తున్నారు వారి డిమాండ్స్ న్యాయమైనవి కాబట్టి ఈరోజు అందరూ వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోరుకుంటూ ఉన్నామని తెలిపారు గ్రాడ్యుటి కనీస వేతనాలు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇవ్వాలని చెప్పారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, టీచర్స్, ఎస్టిఎఫ్, ఏపీటీఎఫ్, టీచర్స్ అందరూ మద్దతు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి జీవి ఆంజనేయులు సిఐటియు నుండి జిల్లా అధ్యక్షులు హనుమంతరెడ్డి శివరామకృష్ణ అంగలకుదురు ఆంజనేయులు యుటిఎఫ్ టీచర్స్ శ్రీనివాసరావు బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బివి నాగేశ్వరరావు వారి సతీమణి వెంకాయమ్మ వీర పనిని చంద్రమౌళి టీచర్స్ కార్యకర్తలు వెల్ఫేర్ సెక్టార్ లీడర్స్ పి ఉమాశంకరి నిర్మల సిహెచ్ గాయత్రి డి బీబీలు నాగజ్యోతి బి శ్రీదేవి జి పద్మ జే పద్మావతి హరిత కృష్ణకుమారి ఏ ఎల్ ప్రసన్న జిల్లా కోశాధికారి తదితరులు హాజరై నిరసనలు తెలిపారు

## రాజకీయాల కోసం ఫిజికల్ హ్యాండీక్యాప్డ్‌కి పెన్షన్ ఆపివేయడం సిగ్గుమాలిన చర్య: కొమ్మాలపాటి

పెదకూరపాడు మేజర్‌న్యూస్:
కోసూరు మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన వికలాంగుడైన శ్రీనివాసరావుకు పింఛను ఆపటం సిగ్గుమాలిన చర్య అని పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ మండి పడ్డారు. గుడిపాడు పర్యటనలో బాగంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ కోసూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన శనగవరపు వీర బ్రహ్మం కుమారుడు శ్రీనివాసరావుకి పెన్షన్ నిలిపి వేయడం సిగ్గుచేటు అన్నారు.ఒక ప్రక్క వాళ్ళ నాయకుడు కులం చూడం మతం చూడం పార్టీలు చూడం అని మైకు పట్టుకుని ఊకదంపుడు ఉపన్యాసం చెప్తు ఉంటాడు, మరి వారి శాసనసభ్యులు గ్రామాలలో పార్టీ మారమని కోరడంతో కాదని నిరాకరించిన వీర బ్రహ్మం కుమారుని పెన్షన్ నిలిపి వేయడం నీచాతి నీచం అని ధ్వజమెత్తారు. చిన్నపిల్లలను కూడా వదలకుండా నీచ రాజకీయాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న, ప్రభుత్వ పరంగా అందవలసిన సంక్షేమ పథకాలను రాజకీయాలకు ముడిపెట్టి ఆపివేయడం ఏ సంస్కృతితో చెప్పాలని నిలదీశారు. ఇటువంటి కుసంస్కారులను రానున్న ఎన్నికలలో చిత్తశుద్ధిగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంజి మెమోరియల్ ట్రోఫీ విన్నర్ "అంజి సిసి"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:
అంజి స్మారక మెమోరియల్ టోర్నమెంట్ ఎంతో ఉత్సవ భరితంగా సాగింది. మొదటి బహుమతి 50,116 ను మాధవ రెడ్డి అందించగా, రెండో బహుమతి 30,116 కొత్త రామకృష్ణ, వీరబ్రహ్మేంద్ర స్టీల్ అధినేత బ్రహ్మం, మూడో బహుమతి 10,116 గౌతమ్ అందించారు. టోర్నమెంట్ నిర్వాహకుడు నంబూరు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ రావటం వారి చేతుల మీదుగా బహుమతులు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి క్రీడాకారులకు ప్రోత్సహిస్తున్న రామకృష్ణ చేతుల మీదుగా బహుమతు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టోర్నమెంట్ మొదటి ప్రైజ్ ను 50, 116 షీల్డ్ అంజి సిసి సొంతం చేసుకోగా, రెండో బహుమతి 30,116 నరసరావుపేట వారు సొంతం చేసుకున్నారు. మూడో బహుమతి 10,116 ఆర్కే థండర్స్ వారు సొంతం చేసుకున్నారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ... ఎంతో మంచి టోర్నమెంట్ నిర్వహించినందుకు అనిల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఒక క్రీడాకారుడు మరణించిన తర్వాత కూడా వారిని స్మరించుకుంటూ తనకు ఇష్టమైన క్రీడా క్రికెట్ టోర్నమెంట్ అతని పేరు నిర్వహించటం ఎంతో గొప్ప అనుభూతి అని తెలియజేశారు. బెస్ట్ బౌలర్ ,బెస్ట్ బ్యాట్స్మెన్, మెన్ అఫ్ ది సీరియస్ క్రాంతి కిరణ్ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అనిల్, మచ్చ తిరుపతిరావు, బ్రహ్మం, ఆవుల అయ్యప్ప, నవీన్, అఖిల్, దాసరి పూర్ణ, చట్టు వెంకటేష్, రాంబాబు, నాని పాల్గొన్నారు.

## ఈనెల 14 , 15వ తేదీల్లో సంక్రాంతి సంబరాలు

నరసరావుపేట మేజర్ న్యూస్
నరసరావుపేట డిఎస్ఎస్ క్రీడా ప్రాంగణంలో ఈనెల 14, 15 న సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలలో భాగంగా ఔత్సాహిక కళాకారులు నృత్యం, పాటలు, సంగీతం తదితరుముల వాటిలో వారి వారి ప్రతిభను కనబరచుటకై దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ శామ్యూల్..o9191827178I8 మరియు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు 80742 76942. సార్ లను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

## వారధి ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ప్రారంభం



గురజాల, మేజర్‌న్యూస్ :
పట్టణంలోని హెచ్డీఫ్సీ బ్యాంకు సమీపంలో పులిపాడు గ్రామానికి చెందిన మనం సాయికుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన వారధి ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ను పట్టణ సీఐ టీ. బాలకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేనీ వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యా కోసం, ఉన్నత ఉద్యోగల కోసం విదేశాలకు వెళ్లే యువకుల కోసం వారధి ఇన్స్టిట్యూషన్ ప్రారంభించడం ఆనందకరం అన్నారు. మానం సాయి మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిచారు.

## బట్టల పంపిణీ




వినుకొండ మేజర్ న్యూస్: స్థానిక శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో మున్సిపాలిటీ పర్మినెంట్ ఉద్యోగస్తులకు బట్టల పంపిణీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ షకీలా. కార్యక్రమంలో కమిషనర్ వెంకయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మున్సిపల్ కార్మికులు ,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యం ఠాగూర్ రుద్రరాజు మస్తాన్వలి సమక్షంలో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్‌లో చేరిక



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పట్టణ మజ్లిస్ పార్టీ మాజీ అధ్యక్షులు హాజీ షేక్ సలాం మైనారిటీ యువ నాయకుడు షేక్ ఇమ్రాన్‌ల నాయకత్వంలో 30 మంది రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి పార్లమెంట్ సభ్యులు మాణిక్యం ఠాగూర్ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు షేక్ సలాం షేక్ ఇమ్రాన్ లకు మాణిక్యం ఠాగూర్ కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు మైనారిటీల సంక్షేమం అభివృద్ధికి పాటు పడ గలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం మైనారిటీ సబ్ ప్లాన్ చట్టాన్ని ప్రవేశపెట్టడం, మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్యావిధానం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీలకు చేసిన సేవ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చేందుకు శక్తి వంచన లేకుండా నకృషి చేస్తామని హాజీ సలాం ఇమ్రాన్లు అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న పిసిసి కార్యదర్శులు గోవిందు శంకర్ శ్రీనివాస్ ఉప్పుటూరి అనిల్ కుమార్. పార్టీలో వివిధ హోదాలలో ఉన్న ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ నస్రుద్దీన్, షేక్ సిరాజ్, షేక్ బాజీ,షేక్ కరీమూన్, షేక్ నాగూర్ వలి, షేక్ బాజీ, షేక్ సుభాని, షేక్ మస్తాన్ బి, షేక్ శివమ్మ,, తదితరులు పాల్గొన్నారు.

## సుగాలీల సంక్షేమం.. అభివృద్ధికి కృషి చేస్తా



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని 34, 35 వార్డుల కౌన్సిలర్‌లు వడితే కోట్యానాయక్, కె.రమణీబాయిల ఆధ్వర్యంలో సుగాలికాలనీ ప్రజలు శుక్రవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడుని కలసి శ్మశానం, చర్చి, సామాజిక అవసరాలకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సుమారు 5వేలమంది సుగాలీలు ఉన్న తమ ప్రజానీ కానికి శ్మశానం కొరకు ఒక ఎకరం భూమిని కేటాయించాలని విన్నవించారు. తమ కుటుంబ సభ్యులు మరణించిన తర్వాత సాంప్రదాయబద్ధంగా జరుపుకునే స్వీట్ల పంపిణీకి కావలసిన స్థలం, ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహించుకునేందుకు చర్చికి స్థలం కేటాయి ంచాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రాజేష్‌నాయుడు ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకువెళతానని సుగాలీల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ పట్టణ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ బి.బాలకోటినాయక్, ఎం.మంత్రునాయక్, నరసింహానాయక్, ఆర్.శ్రీనునాయక్, వి.సూర్యానాయక్, శానం వెంకట్రావు, బి.వెంకట్ తదితరులు రాజేష్‌నాయుడుకి వినతి పత్రం అందజేసినవారిలో ఉన్నారు.

# పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులను కలిసిన “కన్నా”





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం సత్తెనపల్లి, ముప్పాళ్ళ, సత్తెనపల్లి పట్టణంలో విస్తృ తంగా పర్యటించారు. పార్టీ కార్యకర్తల బాగోగులను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముప్పాళ్ళ మండలం నార్నపాడు గ్రామంలో రాయపాటి దేవేంద్రరావు, పాతూరు పెంచలయ్య లను కలిసి పార్టీ స్థితిగతులపై చర్చించి నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా పట్టణంలో ప్రముఖ న్యాయవాది బత్తిన శ్రీనివాస్‌బాబు ఆహ్వానం మేరకు ఆయన స్వగృహానికి వెళ్లి అల్పాహారం స్వీకరించారు. అనంతరం ముప్పాళ్ళ మండలం, తొండపి గ్రామ కార్యకర్తలతో తన క్యాంపు కార్యాలయంలో “కన్నా” చర్చలు జరిపారు. అక్కడి నుంచి గుజ్జర్లపూడి గ్రామానికి వెళ్లారు. గుజ్జర్లపూడి గ్రామంలో పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని “కన్నా” ఆవిష్కరించారు. ఆయా కార్య క్రమాలలో కన్నా లక్ష్మీనారాయణతో పాటు ముప్పాళ్ళ మండల పార్టీ అధ్య క్షులు బత్తుల నాగేశ్వరరావు, నాయ కులు ఆతుకూరి నాగేశ్వరరావు, కంబాల వెంకటేశ్వరరావు, సర్వేపల్లి సీతారామాంజనేయులు, గన్నమనేని శ్రీనివాసరావు, నందం కబ్బయ్య, పోట్ల ఆంజనేయులు, నూరుబాషా జానీ బాబు, న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, అనుమోలు జయరాం, బాపయ్య చౌదరి, బత్తిన శ్రీనివాస్ బాబు, బండారు నాగరాజు, కొల్లా వెంకటేశ్వరరావు, జానీ ఖాజావలి పాల్గొన్నారు.

## గ్రామోదయం కార్యక్రమంలో మంచి సత్ఫలితాలు వస్తున్నాయి

### జిల్లా కలెక్టర్ శివశంకర్



నరసరావుపేట మేజర్‌న్యూస్

గ్రామోదయం, నగరోదయంతో పల్నాడు జిల్లాలో సత్ఫలితాలు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ శివశంకర అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాను అమరావతి మండలంలో పర్యటించానని, అక్కడ చూసిన ప్రధాన పనులు జల జీవన్ మిషన్ ఇంటింటికి నీటి పథకం పనులు, దారి మధ్యలో వేశారని, దానిని సరి చేయమని సూచించానన్నారు, పాశుద్ధ్య పనులను, డ్రైనేజీ పనులను సవ్యంగా చేయాలని సూచించానన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తాము చేసిన జిల్లాలో రూరల్ ప్రాంతాలు, మున్సిపల్ ప్రాంతా లలో గ్రామోదయం, నగరోదయం చేసిన, సేవలను, పనులను వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష, 1.0,2.0, పనులను పర్యవేక్షించారు, పిడబ్ల్యుడి ఓటర్స్, బంగారు తల్లి, బిసి, ఎస్సీ, ఎస్టీ కాలనీలను విజిట్ చేశారు. గార్ల్ చైల్డ్ బంగారు తల్లిలో ఎవరు ఎనీమియా తో బాధపడుతున్నారు, కాఫీ విత్ క్లాస్ మిత్ర కార్యక్రమాలను పరివేక్షించింది వివరించారు. అందరి వివరాలను విన్న కలెక్టర్ అందర్నీ అఫీషియట్ చేశారు, ఇదేవిధంగా గ్రామాల్లో /పట్టణాల్లో మార్పు తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు వచ్చాయని వచ్చినందుకు మాచర్ల కు 8 ర్యాంక్, మరో మున్సిపాలిటీకి 17వ ర్యాంకు వచ్చిందని, దీనికి కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డిఆర్‌ఓ వినాయకంలు శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డిఆర్‌ఓ వినాయకం, ఆయా మండలాల ప్రత్యేక ఆఫీసర్లు, ఎంపీడీవోలు, నగర కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'గ్రామోదయం':మండల ప్రత్యేకాధికారి బి.రవిబాబు



నూజెండ్ల మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి బోయపాటి రవిబాబు అన్నారు. మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ట్రాన్సిట్ వాక్ నిర్వహించి, పారిశుద్ధ్య పనులు, స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ క్లినిక్, జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణం, యస్ డబ్ల్యుపిసి షెడ్, సైడ్ కాలువలు నిర్మాణాలును శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పరిధిలోని పోలింగ్ బూతులుకు వెళ్లలేని వాళ్ళను గుర్తించి, ఓటర్‌లిస్ట్‌లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు.గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాఫీ త్రాగి, వారిని సత్కరించారు.అనంతరం గ్రామంలో రక్తంలో హీమోగ్లోబిన్ శాతం 12 గా/డియల్ కన్నా తక్కువగా ఉన్న బాలికల గృహాలను సందర్శించి, ఆయా బాలికలకు మరియు తల్లిదండ్రులుకు ఐరన్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ సూపర్వైజర్ ఇన్యాసమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్ల, తదితరులు పాల్గొన్నారు.

## మంచి మంచి కథనాలతో “నేటి దినపత్రికసూర్య” ఆకట్టుకుంటుంది

### క్యాలెండర్ ఆవిష్కరణలో శాసనమండలి విప్ జంగా



దాచేపల్లి మేజర్ న్యూస్:

దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో జంగా నివాసంలో నేటి దినపత్రిక సూర్య 2024 క్యాలెండర్ను శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటిదినపత్రిక సూర్యాలో ప్రతిరోజు వస్తున్న రాజకీయ కథనాలు చాలా బాగుంటున్నాయని అన్నారు. ప్రజల సమస్యలపై గత 17 సంవత్సరములుగా సూర్య దినపత్రిక అలుపెరగని పోరాటం చేస్తుందని ప్రశంసల వర్షం కురిపించారు ఈ సందర్భంగా చైర్మన్ నూకారపు సూర్య ప్రకాష్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా మంచి మంచి కథనాలు ఇస్తూ ప్రజల్లో బలంగా ముందుకు వెళ్లాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ మాజీ కమిషనర్ పెద్ద పెరిరెడ్డి సీనియర్ పాత్రికేయులు బెహరా శ్రీనివాసరావు పల్నాడు జిల్లా బ్యూరో బలుగూరి నరసింహారావు జిల్లా మేనేజర్ పువ్వాడ అమర్ మాసెట్టి పుల్లారావు గద్దల వేదమని తదితరులు పాల్గొన్నారు.